ong-5_ong-5.qxd 3/21/2026 11:00 PM Page 1



ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## మార్కాపురం జిల్లా తొలి కలెక్టర్‌గా ఎం విజయ సునీత నియామకం



**మార్కాపురం, మార్చి 21, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాకు తొలి కలెక్టర్‌గా ఎం విజయ సునీత నియమితులయ్యారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారిణి అయిన ఆమెకు పరిపాలనా వ్యవస్థలో మంచి అనుభవం ఉంది. ఇంతకుముందు అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన విజయ సునీత, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసి ప్రశంసలు పొందారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఆమె చురుకైన పాత్ర పోషించారు. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో పరిపాలన బలోపేతం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఆమె ప్రత్యేక దృష్టి సారించనున్నారని తెలుస్తోంది. జిల్లా ప్రజలు కూడా ఆమె నాయకత్వంలో అభివృద్ధి వేగం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా శనివారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగ భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నెల రోజులు ఉపవాస దీక్షల అనంతరం శనివారం జిల్లావ్యాప్తంగా ఈద్గా వద్ద సామూహిక ప్రార్ధనలు చేశారు. ఒంగోలు నగరంలోని కొణిజేడు బస్టాండ్ వద్ద ఈద్గాలో వేలాది మంది ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు కానుకలు పంపిణీ చేశారు. కులమతాలకు అతీతంగా బంధుమిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని మసీదులను సుందరంగా అలంకరించి విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. వేలాది మంది ముస్లింలు ఆయా ప్రాంతాల్లో మసీదులకు విచ్చేసి ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు పండుగ ప్రాధాన్యతను వివరించారు.

## నేడు గొట్టిపాటి హనుమంతరావు 29వ వర్ధంతి

- యద్దనపూడిలో ఆయన సమాధి వద్ద ప్రత్యేక కార్యక్రమాలు..ఏర్పాట్లు పూర్తి
- నేటికి ఆయన పలువురుకి స్ఫూర్తిదాయకం



**అద్దంకి, మార్చి 21, ప్రభాతవార్త :**

మాజీ మంత్రి స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు 29వ వర్ధంతి కార్యక్రమం అదివారం ఘనంగా నిర్వహించేందుకు యద్దనపూడిలోని ఆయన సమాధి వద్ద ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రజా జీవితంలో అలుపెరగని పోరాటం చేసి, ఆయన చేపట్టిన పదవులకు వన్నెతెచ్చిన మహానాయకుడు ఘనాపాటి స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు. ప్రజా జీవితంలో తనకు అవకాశం లభించినప్పుడల్లా సమాజంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సేవలతోపాటు వ్యక్తిగత మైన అవసరాల విషయంలో కూడ తనవంతు సహకారాన్ని అందించిన వ్యక్తులలో గొట్టిపాటి హనుమంతరావు ఒకరు. జనహృదయ నేతగా, నిగర్వి, నిరాడంబరుడు, నిష్కళంక హృదయుడు, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు పలువురు జీవితాలలో వెలుగునింపిన నిస్వార్ధ ప్రజా సేవకులుగా, ఇటు ఉమ్మడి ప్రకాశంలోను, అటు ఉమ్మడి గుంటూరు జిల్లాలోను ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన రాజకీయ ప్రస్థానం గ్రామ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అప్రతిహతంగా ఎదిగారంటే ఆయన నిస్వార్ధసేవే అందుకు తార్కాణం. నేటికి ఆయన రాజకీయ జీవితం పలువురికి ఆదర్శ ప్రాయం, అనుసరనీయంగా, కొనసాగుతుంది. ఎల్‌ఎంబి బ్యాంకు చైర్మన్‌గా, సంతమాగులూరు సమితి అధ్యక్షులుగా, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్‌గా, మార్టూరు శాసనసభ్యులుగా ఆయన కొనసాగించిన రాజకీయ ప్రస్థానం, ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. నాడు నారా చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో పౌరసరఫరా శాఖమంత్రిగా, మచ్చలేని మనిషిగా, నిస్వార్ధ రాజకీయ సేవకునిగా, ఆయన చేసిన సేవ మరువరానిది, నేటికి పలువురు ఆయన సేవలను స్మరించుకుంటున్నారంటే ఆయన నిర్వహించిన ఆదర్శవంతమైన ప్రజా సేవే అందుకు తార్కాణం. ఆయన చూపిన ఆశయాల మార్గంలో ప్రస్తుత రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనసాగుతున్నరంటే గొట్టిపాటి హనుమంతరావు రాజకీయాలలో నిష్కళంకమైన సేవకు ప్రతి రూపంగానె గొట్టిపాటి రవికుమార్ నిలిచారు అనడంలో సందేహం లేదు. అదివారం యద్దనపూడిలోని స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు సమాధి వద్ద రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తోపాటు వారి కుటుంబసభ్యులు, బంధువులు, ప్రత్యేకంగా గొట్టిపాటి అభిమానులు, టిడిపి కార్యకర్తలు, పార్టీ అభిమానులు మహానేతకు నివాళులర్పించనున్నారు.

# సిలిండర్ దొరికిందా..'యుద్ధం' నిలిచినట్టే..!

- నల్లబజారుకు ఇంటి గ్యాస్ ఏజెన్సీల ఎదుట ఎండలో గంటల పాటు వినియోగదారుల నిరీక్షణ
- ఇజ్రాయిల్- ఇరాన్ యుద్ధం వంటింట్లో సెగలు రేపుతుంది
- గ్యాస్ పొయ్యిల వినియోగదారులకు సిలిండర్లు దొరకడం లేదు



**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో ఎక్కడ సమస్య లేదు. అవసరమైన మేర గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఎవరు ఆందోళన చెందవద్దు, ప్రాధాన్య క్రమంలో పంపిణీ చేస్తున్నాం, వినియోగదారులకు ఇబ్బంది కలగనియొద్దని ఏజెన్సీలు, పంపిణీ సిబ్బందికి సూచించాం. యుద్ధ ప్రభావానికి ముందు రోజుకు 13000 సిలిండర్లు సరఫరా చేశాం. ఇప్పుడు 13500 వరకు ఇస్తున్నాం, బుకింగ్‌లు పెరగడం వల్ల సమస్య వస్తుందని అధికారులు చెప్తున్న మాట. గ్యాస్ బుక్ చేసిన వారికి ప్రాధాన్య క్రమంలో సరఫరా కావడం లేదు. పది రోజులకు పైగా అవుతున్నా ఇంటికి గ్యాస్ చేరడం లేదు. దాంతో బయట తిండి తినలేక ఇంట్లో వండుకునేందుకు వీలు లేక సిలిండర్లు పట్టుకుని ఏజెన్సీల వద్దకు పరుగులు పెడుతున్నారు. ఒంగోలులోని ఒక ఏజెన్సీ వద్దకు శనివారం మండుటెండలో గంటల పాటు నిరీక్షించారంటే పరిస్థితి అర్ధం చేసుకోవచ్చు. తీరా మధ్యాహ్నానికి స్టాక్ లేదని సోమవారం రమ్మని సిబ్బంది సెలవిచ్చారు. గృహఅవసరాల సిలిండర్లను బుక్ చేసుకున్న ఒకటిన్నర రోజుల్లోనే డెలివరి చేస్తామని అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్తున్న క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. కొన్ని ఏజెన్సీల పంపిణీ దారులు డెలివరి బాయ్ అత్యవసరాన్ని అవకాశాన్ని మలుచుకున్నారు. వాణిజ్య సిలిండర్ల సరఫరా తగ్గిపోవడంతో గృహ అవసరాల సిలిండర్లకు మార్కెట్‌ల్లో గిరాకి పెరగడంతో బహిరంగ మార్కెట్లో రూ.2వేలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. సరఫరాలో ఆలస్యం అధిక ధర వసూళ్లు, బుకింగ్ ఇబ్బందులు తలెత్తితే పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్లను సంప్రదించాలని ఓ ప్రకటనలో విడుదల చేశారు. ఏజెన్సీ నిర్వాహకులు సైతం ల్యాండ్‌లైన్, చరవాణి నంబర్లు తీయడంలేదు. కొందరు డెలివరి బాయ్‌ల సైతం సెల్‌ఫోన్‌లు స్విచ్ఛాప్ చేసుకోవడం వినియోగదారులకు తలపోటుగా మారింది. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ రూ.4వేలు, గృహ అవసరాల సిలిండర్ రూ.2500 నుంచి రూ.3వేల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఏజెన్సీల సహకారంతో గ్యాస్ డెలివరి బాయ్ హోటల్, రెస్టారెంట్ల నిర్వాహకులతో కుమ్మక్కై దందా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని ఐఓసీ, హెచ్‌పీ, బీపీసీ కంపెనీలకు సంబంధించి మొత్తం 64 గ్యాస్ ఏజెన్సీలు ఉండగా వాటి పరిధిలో 8లక్షల 74వేల 38 గృహ అవసరాల కనెక్షన్లు, మరో 8 వేలు వాణిజ్య కనెక్షన్లు ఉన్నాయి. పేరుకు ఒకటి, రెండు వాణిజ్య సిలిండర్లు వాడుతున్నా ఎక్కువగా వంటగ్యాస్ సిలిండర్లు వినియోగించేవారే. ఇది నిబంధనలకు విరుద్ధమైన జిల్లా పౌరసరఫరాల అధికారులు పట్టించుకోవడం లేదు. పది రోజుల క్రితం బుక్ చేశాం, ఓటీపీ వచ్చింది సిలిండర్లు మాత్రం ఇవ్వలేదని, చేసేది లేక మేమే ఏజెన్సీకి వచ్చామని ఒంగోలు నగరంలోని ఒక ప్రాంతానికి చెందిన మహిళ వాపోయారు. దీని కోసం తాను, తన కుమారుడు పని మానుకోవాల్సి వచ్చిందని తెలిపారు. 20 రోజులు అవుతుంది, గ్యాస్ బుక్ చేసి, ఏజెన్సీకి వచ్చి అడిగితే నిల్వ లేదంటున్నారు. ఇంట్లో వండుకోలేక కరీస్ పాయింట్ నుంచి తెచ్చుకుని ఎన్నాళ్లు తింటాం అంటూ ఒంగోలు నగరానికి చెందిన మరో మహిళ ప్రశ్నించారు. తమకు ఒకే గ్యాస్ కనెక్షన్ ఉందని, బుక్ చేశాక ఓటీపీ వచ్చినా ఫలితం లేదు. సిలిండర్ కోసం రెండు రోజులుగా ఏజెన్సీకి ఆటోలో వచ్చి ఎండలో పడిగాపులు పడుతున్నాం, 65ఏళ్ల వయస్సులో మాకు బాదేంటి మరో వినియోగదారుడు కష్టం వివరించాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బుకింగ్ చేసుకున్న వారికి సకాలంలో అందేలా చూడాలని, ఎక్కడైనా ఏజెన్సీ నిర్వాహకులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజానీకం కోరుతుంది.

# అవినీతి అధికారులపై కొరడా..

- తహసిల్దారు, వీఆర్వో సస్పెన్షన్... మరికొంత మందిపై వేటు

**పెద్దారవీడు(మార్కాపురం), ప్రభాతవార్త**

భూముల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన అవినీతి అధికారులను జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దారవీడు తహసిల్దారు దిలీప్ కుమార్, దేవరాజుగట్టు వీఆర్వో విజయభాస్కర్ రెడ్డిలు కలిసి భూముల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు నిగ్గు తేల్చారు..తహసిల్దారు దిలీప్ కుమార్ సెలవులు ఉన్నప్పటికీ కార్యాలయంలో జరగాల్సిన ప్రక్రియను వైద్యశాల నుంచే నడిపి అక్రమాలకు పాల్పడ్డారు. సుమారు 30కి పైగా ప్రభుత్వ భూములకు సంబంధించిన ఫైల్స్ మ్యుటేషన్ చేసినట్లు విచారణలో వెల్లడయింది. బాధితుల ఫిర్యాదు మేరకు జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు విచారణ చేసి అక్రమాలను నిగ్గు తేల్చి జిల్లా కలెక్టర్ పి రాజా బాబుకు నివేదించారు. నిబంధనలకు విరుద్ధంగా వీరు ఇరువురు వ్యవహరించినట్లు తేల్చారు. దేవరాజు గట్టు గ్రామానికి సంబంధించిన భూముల వ్యవహారమే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. తహసిల్దార్ దిలీప్ కుమార్‌పై గత సంవత్సరం డిసెంబర్ నెలలో కాళహస్తి సబ్ కలెక్టర్ విచారణ చేసి వెళ్లారు. అయితే సంబంధిత ఫైల్స్ ఆమెకు ఇవ్వకపోవడంతో జిల్లా రెవెన్యూ ఆఫీసర్ కు తహసిల్దార్ దిలీప్ కుమార్ వ్యవహారంపై చర్యలకు నివేదించారు. తహసిల్దార్ దిలీప్ కుమార్ అక్రమాలకు పాల్పడి ఇప్పటికి మూడు పర్యాయాలు సస్పెన్షన్ గురయ్యారు. పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడడం, అధికారులు విచారణ చేయడం వాస్తవాలపై చర్యలు తీసుకోవడం పరిపాటిగా మారింది. గతంలో ఒంగోలులో పనిచేస్తున్న సమయంలో వచ్చిన ఆరోపణలపై తొలిసారిగా సస్పెన్షన్ వేటు వేశారు.పెద్దారవీడులోనే భూ అక్రమాల్లో తహసిల్దార్ దిలీప్ కుమార్ రెండు పర్యాయాలు సస్పెన్షన్ కు గురయ్యారు. ప్రభుత్వ భూముల వ్యవహారంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడం సస్పెన్షన్ కు గురి కావడం తహసిలారు దిలీప్ కుమార్ కు పరిపాటిగా మారింది. భూముల వ్యవహారంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడిన తహసిల్దారు దిలీప్ కుమార్ తో పాటు, దేవరాజు గట్టు విఆర్ఓ విజయభాస్కర్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ భూముల అక్రమాల వ్యవహారంలో మరో రెండు గ్రామాలకు సంబంధించిన విఆర్వోలపై కూడా వేటు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.




6_6.qxd 3/21/2026 11:13 PM Page 1



# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

**- మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు**



**బల్లికురవ, మార్చి 21, ప్రభాతవార్త**
రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం మండలంలో అత్యంత భక్తి శ్రద్దలతో కొనసాగాయి. మసీదులు, ఈద్గాల వద్ద నెల రోజుల పాటు రాత్రి, పగలు ఇస్లాం ధర్మాన్ని ఆచరించిన ముస్లిం సోదరులు ఈ పవిత్ర పర్వదినం వేళ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పవిత్ర రంజాన్ఉపవాసాల ద్వారా భౌతిక సామర్ధ్యాలు మెరుగై, ఆధ్యాత్మిక శక్తి ద్విగుణకృతం అవుతుందని ఇమామ్‌లు వెల్లడించారు. మండలంలోని బల్లికువ, కొనిదెన, వల్లపల్లి, చెన్నుపల్లి, కొప్పెరపాడు, ఉప్పుమాగులూరు తదితర గ్రామాలలో హిందూ, ముస్లింలు, పరస్పరం ఆలింగనం చేసుకుని, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పండుగ వేళ నమాజులలో లోక కళ్యాణం కోసం ప్రార్ధిస్తామని ఇమామ్‌లు వివరించారు. మానవాళికి వచ్చే ముప్పులు తప్పించమని అల్లాను కోరుతామన్నారు. దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం మనుషులకు రుజు మార్గాన్ని బోధిస్తుందన్నారు. ఈ మాసంలో చేసే ప్రత్యేక నమాజ్‌తో పాటు, ఖురాన్ గ్రంధ పారాయణాన్ని కనీసం ఒక సారి పూర్తి చేస్తారన్నారు. ఈ పవిత్ర గ్రంధ పఠనం జీవిత విలువలను ఉన్నతంగా మలుస్తుందన్నారు. తోటి వారి పట్ల కనికరం, సానుభూతి, ఉపకారం, సోదర భావం లాంటి సద్గుణాలను మరింతగా పెంపొందిస్తుందని, సమస్యలను కష్టాలను అయినా భరించి, రంజాన్ ఉపవాసం చేయడం ప్రత్యేకమన్నారు. తమ తప్పులను క్షమించి, తాము జీవిస్తున్న ప్రతిక్షణం అల్లా తమకు ప్రసాదించిన వరప్రసాదంగా భావిస్తూ, ముస్లిం సోదరులు పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు.

# క్రీడలతో ఐక్యమత్యం పెంపు

**- 23వ ఆర్‌సీసీ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కదిరి పార్ధసారధి**



**సీఎస్‌పురం, మార్చి 21, ప్రభాతవార్త**
క్రీడలు ఐక్యతను పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని కదిరి బాబురావు, వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారధి అన్నారు. శీలంవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న 23వ ఆర్‌సీసీ క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం కదిరి పార్థసారధి ప్రారంభించారు. మొదటి బహుమతి కదిరి వెంకట ప్రకాశ్‌రావు బ్రదర్స్ రూ.75వేలు రూపాయలు, ద్వితీయ బహుమతి మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, మునగల ప్రవీణ్ కుమార్ రెడ్డి రూ.45,116 రూపాయలు, మూడవ బహుమతి కదిరి రత్నం కుమారుడు శివ రూ.25,116, నాలుగో బహుమతి రావూరి నారయ్య కుమారులు రూ.15,116 బహుమతులు సమకూరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బుజ్జి, మాజీ ఎంపీటీసీలు మునగల నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, తికణం బాబురావు, కొట్టే శ్రీను, కదిరి రత్నం, ముడియాల గోపి, షేక్ నాయబ్ రసూల్, షేక్ సత్తార్, టి.లక్ష్మీనారాయణ, మూరం మస్తాన్ రెడ్డి, అంజనాద్రి, కొట్టే సుభాష్, ఇరగని మాధవరావు, సంగిశెట్టి పిరయ్య, కొట్టే అంకయ్య, సైదులు, పాశం సురేష్, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి వారి నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన దద్దాల



**పామూరు, మార్చి 21, ప్రభాతవార్త**
పామూరు పట్టణ సీఎస్‌పురం రోడ్డు అశ్విని సూపర్ మార్కెట్ పక్కన కొత్తపల్లి గ్రామ వాస్తవ్యులు కుమ్మరి రోశయ్య- వెంగమ్మ నూతన గృహప్రవేశ వేడుకలో శనివారం కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమ్మరి నాగేశ్వరరావు- మౌనిక కుమ్మరి నాగేంద్ర ప్రసాద్- సునీత దంపతులకు నూతన గృహప్రవేశం శుభాకాంక్షలు తెలియజేసి, నూతన ఇంట్లో అడుగుపెడుతున్న మీకు అంతా మంచే జరగాలని కోరుకుంటూ, మీ కష్టాలన్నీ తీరిపోయి మరిన్ని సుఖసంతోషాలతో గడపాలని దద్దాల నారాయణయాదవ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, కటికల వెంకటరత్నం, షేక్ గయాజ్, చెనికల శ్రీనివాసులు, ముడియాల అనంతరెడ్డి, శ్రీరామ శ్రీనివాసులు, తుపాకుల ఆంజనేయులురెడ్డి, రేగులగడ్డ నాగరాజు, ఉడుముల మధుసూదన్‌రెడ్డి,రాచకొండ మహేంద్ర, కందుల శివరామిరెడ్డి, మితికాల బాలకృష్ణ, బత్తుల మస్తాన్‌రెడ్డి, మోరబోయిన రాధాకృష్ణ, పాశం కొండయ్య, మార్తల శివారెడ్డి, బడబాన్ని రాజు, రాజు కుందురు మాల్యాద్రిరెడ్డి, కోటపాటి రమణారెడ్డి, బత్తుల మాలకొండారెడ్డి, ఉడుముల రమణారెడ్డి, చింతలపూడి చంద్రయ్య, మోడీ నరేంద్ర, సీదనబోయిన గిరిబాబు, రేగలగడ్డ మాలకొండ్రాయుడు, నాగి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీఐ శ్రీనివాసరావు



**పామూరు, మార్చి 21, ప్రభాతవార్త**
రంజాన్ పర్వదినం సందర్భంగా పామూరు సీఐ ఎం.శ్రీనివాసరావు ముస్లిం ప్రార్ధన స్థలం ఈద్గా దగ్గర పట్టణ ముస్లిం సోదరులకు రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ దీక్షలు, ఉపవాసాలు, దైరారాధన ,దానధర్మాలు చెడును తృజించడం, సాటి మానవులకు సేవ వంటి సత్కార్యాలు ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ పట్టణ ప్రజలకు సుఖ సంతోషాలు కలిగించాలని, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని ఆయన తెలిపారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని సీఐ ఎం.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## కుమ్మరివారి గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న గంగసాని హుస్సేన్‌రెడ్డి



**పామూరు, మార్చి 21, ప్రభాతవార్త**
పామూరులోని సీఎస్‌పురం రోడ్డులోని అశ్విని సూపర్ మార్కెట్ పక్కన కుమ్మరి రోశయ్య, వెంగమ్మల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుమ్మరి నాగేశ్వరరావు - మౌనిక, కుమ్మరి నాగేంద్ర ప్రసాద్- సునీత దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, స్టేట్ గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య,శ్రీరామ్ శ్రీనివాసులు, ముడియాల అనంతరెడ్డి, తుపాకుల ఆంజనేయులు, రేగలగడ్డ నాగరాజు, మితికేల బాలకృష్ణ, నాగి రసూల్, రేగలగడ్డ మాలకొండ రాయుడు, చెన్నుబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజీ, పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

**- సర్పంచ్ నాగమణి, కార్యదర్శి శ్రీనివాసులుకు ఘన సత్కారం**



**సంతనూతలపాడు ,మార్చి 21, ప్రభాతవార్త**
ఇటీవల సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల బేస్మెంట్ దిమ్మెలు దెబ్బతిని పొట్టి శ్రీరాములు నివాళుల కార్యక్మం నిలిచిపోయింది. దీనిపై సంతనూతలపాడు వాసవి క్లబ్ ప్రతినిధులు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణిలకు సంఘటనకు సంబంధించి వివరించి వినతిపత్రం అందజేశారు. తదుపరి స్థానిక ఎస్సై అజయ్‌బాబు ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, సర్పంచ్ దర్శి నాగమణిలు దెబ్బతిన్న విగ్రహాల దిమ్మలకు మరమ్మత్తులు చేయించారు. శనివారం నాడు సంతనూతలపాడు వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో దెబ్బతిన్న విగ్రహాలకు మరమ్మత్తులు తదుపరి గాంధీజీ, పొట్టి శ్రీరాములుకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు, జీఎల్ ప్రసాదరావులు వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి ఆంజనేయులు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు వేమూరి నాగమణి తదితరులు ఈ సందర్భంగా దెబ్బతిన్న విగ్రహాలకు మరమ్మత్తులు చేయించి సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గౌరవ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, వాసవి క్లబ్ సెక్రటరీ శిఘకొల్లి రాజేష్, కోశాధికారి పామిడి సుధాకర్, వాసవి మహిళా క్లబ్ గౌరవ అధ్యక్షురాలు జి.సులోచన, సంతనూతలపాడు గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వై.మణి, బిల్ కలెక్టర్ పి.రాజాబాబు, వాసవి క్లబ్ ప్రతినిధులు వేమూరి రాజేష్, నల్లమల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదంలో దెబ్బతిన్న జాతీయ నేతలు గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల దిమ్మెలను సత్వరమే మరమ్మత్తులు చేయించిన సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసులు, సర్పంచ్ దర్శి నాగమణి తదితరులకు వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లిశెట్టి శ్రీనివాసరావు తదితరులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ప్రాణాలు తీస్తున్న బెట్టింగ్

**- మొదటి సారి జైలుకు, రెండో సారి కఠిన శిక్షలు**

**- ఎస్పై వెంకట రమణయ్య హెచ్చరికలు**



**పెద్దదోర్నాల, మార్చి 21, ప్రభాతవార్త**
ప్రస్తుతం యువతకు మాయ మాటలు చెప్పి ఆన్‌లైన్, అక్రమ బెట్టింగ్ దిశగా ఘటనలు పెరుగుతున్న నేపధ్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.ఈ మేరకు పెద్దదోర్నాల ఎస్సై ఎస్.వెంకట రమణయ్య మాట్లాడుతూ బెట్టింగ్ ఒక తీవ్రమైన నేరమని, మొదటి సారి పట్టుబడిన వారికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని తెలిపారు. అదే వ్యక్తి రెండో సారి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొంటే మరింత కఠిన శిక్షలు, ఎక్కువ కాలం జైలు శిక్ష విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. బెట్టింగ్‌కు అలవాటు పడితే ఆర్ధిక నష్టం, అప్పులు, కుటుంబ కలహాలు, ప్రాణాలు కోల్పోవడం, జీవితం నరక ప్రాయ మవుతుందని హితవు పలికారు. భారతదేశంలో అక్రమ జూదము, బెట్టింగ్ కార్యకలాపాలు చట్ట విరుద్ధమని పబ్లిక్ గ్యాంబ్లింగ్ చట్టం ప్రకారం జైలు శిక్షలు, జరిమానాలు తీవ్రంగా ఉంటాయి. ఇటీవల తీసుకొచ్చిన ఆన్‌లైన్ గేమింగ్ చట్టాల ప్రకారం అక్రమ బెట్టింగ్ నిర్వహణకు 3 సంవత్సరాల వరకు జైలు, పునరావృతమైతే 5 సంవత్సరాల వరకు శిక్షలు విధించే అవకాశం ఉందని ఎస్సై వెంకట రమణయ్య తెలిపారు. ఇటీవల దేశ వ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ యాప్‌లపై కఠిన చర్యలు తీసుకుంటూ వందల సంఖ్యలో వెబ్‌సైట్లు, యాప్‌లను ప్రభుత్వం బ్లాక్ చేసిందని వివరించారు. ఎస్సై ఎస్.వెంకట రమణయ్య సూచనలు ఇస్తూ రక్షణ లాభాల ఆశతో బెట్టింగ్‌ల వైపు వెళ్ళవద్దు. ఇది ఆర్థికంగా మాత్రమే కాదు, ప్రాణాపాయం కలిగించే ప్రమాదకరమైన అలవాటని హెచ్చరించారు. యువత బెట్టింగ్‌లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి కుటుంబ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. అక్రమ బెట్టింగ్‌లకు పాల్పడే వారి సమాచారం తెలిసినవారు వెంటనే 100 కి లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ 9121102266 కు లేదా సమీప పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని ఎస్సై వెంకటరమణయ్య ప్రజలకు సూచించారు.

## నాడు రాజకీయ ప్రత్యర్థులు.. నేడు ఒకే పార్టీ నాయకులు







**పెద్దదోర్నాల, మార్చి 21, ప్రభాతవార్త**
నాడు దోర్నాలలో ఎదురెదురుగా తారసపడని మాజీ ఎమ్మెల్యేలు కేపీ కొండారెడ్డి, జంకె వెంకటరెడ్డిలు నేడు ఒకే పార్టీ నాయకులుగా దోర్నాలలోని ఓ ప్రముఖుడు నిర్మించిన నూతన లాడ్జి ప్రారంభోత్సవంలో కలుసుకోవడం చర్చనీయాంశ మైంది. నాడు ఏపీ వర్గం నాయకులు జంకె వర్గాన్ని కలవరు. జంకె వర్గం నాయకులు కేపీ వర్గాన్ని కలుసుకోరు. మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి నాటి మార్కాపురం నియోజకవర్గంలో(ప్రస్తుత యర్రగొండపాలెం నియోజకవర్గ అప్పట్లో మార్కాపురంలో ఉంది) రాజకీయ దురందురుడిగా, అప చాణిక్యుడిగా పేరుంది. కాంగ్రెస్ పార్టీయే కేపీ కొండారెడ్డి, కేపీ కొండారెడ్డి యే కాంగ్రెస్ పార్టీగా గుర్తింపు తెచ్చారు. సమైక్యాంధ్ర విడిపోయి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలుగా ఏర్పడ్డాక కాంగ్రెస్ పార్టీ జాడ ఉనికి లేకుండా పోయింది. దీంతో మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే క్రమంలో జంకె వెంకటరెడ్డి పరిస్థితి కూడా అప్పట్లో తెలుగుదేశం పార్టీ అంటే జంకె వెంకటరెడ్డి, జంకె వెంకటరెడ్డి అంటే తెలుగుదేశం పార్టీ అని మార్కాపురం నియోజకవర్గంలో పేరుంది. అప్పట్లో వీరిద్దరూ శాసించారు. వీరు మార్కాపురం ఎమ్మెల్యేలుగా రెండు మూడు సార్లు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అప్పట్లో పరస్పరం తీవ్ర విమర్శలు చేసుకున్న ఈ నాయకులు కాలక్రమేన రాజకీయ పరిస్థితుల మార్పుతో ఒకే పార్టీలో చేరి ఉండడం విశేషంగా నిలిచింది. మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు ప్రస్తుతం ఒకే పార్టీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. దోర్నాలకు చెందిన ఘంటా గురవారెడ్డి, శ్రీశైలం రోడ్డు గణపతి చెక్‌పోస్టు వద్ద నిర్మించిన శ్రీ వినాయక గ్రాండ్ ఇన్ లాడ్జి ప్రారంభోత్సవానికి విచ్చేసి ఒకే చోట కనిపించి పలకరించుకోవడం అక్కడి ప్రజల్లో ఆసక్తినిరేకెత్తించింది. ఒకప్పుడు విభేదాలతో ఉన్న నాయకులు ఇప్పుడు ఐక్యంగా కనిపించడం రాజకీయాల్లో శాశ్వత శత్రుత్వం, మిత్రత్వం ఉండవని మరో సారి నిరూపించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిన్నటి ప్రత్యర్థులు నేటి మిత్రులుగా మారిన ఈ సంఘటన దోర్నాల రాజకీయ వర్గాల్లో విశేష చర్చకు దారితీసింది.

## నూతనంగా నిర్మించిన శ్రీ వినాయక గ్రాండ్ ఇన్ లాడ్జిని

**ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే తాటిపర్తి, మాజీ ఎమ్మెల్యేలు కేపీ, జంకె**





**పెద్దదోర్నాల, మార్చి 21, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో శ్రీశైలం రోడ్డు గణపతి వద్ద ఆధునిక వసతులతో నిర్మించిన శ్రీ వినాయక గ్రాండ్ ఇన్ లాడ్జిని శనివారం జరిగిన కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యేలు కేపీ కొండారెడ్డి, జంకె వెంకటరెడ్డిలు ప్రారంభోత్సవం చేశారు. పర్యాటకులు, భక్తులకు, యాత్రికులు, నాయకులకు, వ్యాపరవేత్తలకు సౌకర్యవంతమైన వసతి అందించే విధంగా గదులు, పార్కింగ్, భద్రత వంటి సౌకర్యాలతో నిర్మించడం అభినందనీయ మన్నారు. ఈ ప్రారంభోత్సవంలో శ్రీ వినాయక గ్రౌండ్ ఇన్‌లాడ్జి యజమాని ఘంటా గురవారెడ్డి, వైకాపా మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డితో పాటు పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనలకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు



**యర్రగొండపాలెం, మార్చి 21, ప్రభాతవార్త**
రంజాన్ పర్వదినాన్ని పురష్కరించుకుని శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని జామియా మసీదు దగ్గర గల ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ ప్రార్ధనలకు సంఘీభావంగా ఈద్గా ఆవరణలో ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఇస్మాయిల్ ఏర్పాటు చేసిన శిబిరం వద్ద యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు ఎరిక్షన్‌బాబు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నమాజ్ అనంతరం డాక్టర్ షేక్ ఇస్మాయిల్ మౌలానా, హిదయతుల్లా, మౌలానా జకీర్ మత్తపెద్దలు, వైసీపీ జడ్పీటీసీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సాబీర్ భాష, సయ్యద్ అల్లా మాలిక్, షేక్ గఫార్ తదితరులు ఉన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. తప్పిన ప్రాణ నష్టం





**యర్రగొండపాలెం, మార్చి 21, ప్రభాతవార్త**
జాతీయ రహదారి 539 పై అతి వేగంగా ప్రయాణిస్తున్న రెండు కార్లు ఘోర రోడ్డు ప్రమాదానికి గురి అయిన సంఘటన మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం సమీపంలో శనివారం చోటు చేసుకుంది. యర్రగొండపాలెం పోలీసులు తెలిపిన సమాచారం మేరకు హైదరాబాద్ నుంచి పామూరుకు భార్య భర్తలు ఇద్దరితో బయలుదేరిన కారు, ఒంగోలు నుండి యర్రగొండపాలెంకు పేపర్‌కట్టలతో బయలుదేరిన మరో కారు జాతీయ రహదారి 565 పై యర్రగొండపాలెం కూటవేటు దూరంలో ఉన్న అనుకుంట దగ్గరకు వచ్చే సరికి అదుపు తప్పి ఎదురెదురుగా వచ్చిన రెండు కార్లు ఢీకొన్నాయి. ఆ కారులలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అవ్వడంతో వారిని హుటాహుటీన సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్న భార్య భర్తలను స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తలరించారు. గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్తున్నారు. అయితే ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకదానికి ఒకటి ఎదురెదురుగా కార్లు ఢీకొనడంతో అదుపు తప్పిన కార్లు పూర్తిగా ధ్వంసం అయి రోడ్డుపై అడ్డంగా పడ్డాయి. ఈ ఘటనతో కొంత సేపు రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు క్రేన్ సహాయంతో రోడ్డుపై పడ్డ కార్లను పక్కకు తీసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. తెల్లవారు జాము కావడం నిదురముంచుకు రావడం పైగా అతి వేగం నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై యర్రగొండపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





**రాచర్ల, మార్చి 21 ప్రభాతవార్త**
మండలంలోని జేపీ చెరువు గ్రామ అటవీ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి.శనివారం ప్రత్యేక పూజలు సందర్భంగా భక్తులువేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆలయ పూజారులు బుజ్జి స్వామి బృందం భక్తుల చేత పూజలు చేయించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఉగాది,రంజాన్ పండుగల సందర్భంగా శుక్ర,శని, ఆదివారాలు సెలవుదినాలు కావడంతో భక్తులు విపరీతంగా ఆలయానికి రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గుండము వద్ద లక్ష్మమ్మ వనం వద్ద వాహనాలు బారులుగా నిలిచిపోవడంతో భక్తులు ఇబ్బందులకు గురయ్యారు సమాచారం అందుకున్న ఈవో నాగయ్య తమ సిబ్బందిని అప్రమత్తం చేసి పోలీస్‌అటవీశాఖ అధికారుల సహకారంతో ట్రాఫిక్ క్లియర్‌కు చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించారు.

**భక్తులపై తేనెటీగల దాడి :**
రంగస్వామి ఆలయంలో భక్తులపై తేనెటీగలు దాడి చేశాయి. ఒక్కసారిగా తేనెటీగలు చెలరేగడంతో భక్తులు భయాందోళనలతో చల్లా చెదురై పరుగులు తీశారు. తేనెటీగల దాడిలో చిన్న పిల్లలతో సహ అనేకమంది పెద్దలు వృద్ధులు గాయపడ్డారు. ఈ సంఘటనతో ఆలయంలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. అప్రమత్తమైన ఆలయ సిబ్బంది వెంటనే స్పందించి మైకుల ద్వారా భక్తులను అప్రమత్తం చేస్తూ ఎక్కడి వారు అక్కడే ఉండాలని ఆందోళన చెందవద్దని సూచించారు. కొంతసేపటికి పరిస్థితి చక్కబడడంతో అంత ఊపిరి పీల్చుకున్నారు. ఎవరో అపవిత్రంగా స్వామివారి సన్నిధికి రావడంతో ఈ దుర్ఘటన జరిగిందని భక్తులు చర్చించుకోవడం గమనార్హం.

# మండలంలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



**రాచర్ల, మార్చి 21, ప్రభాతవార్త**
రంజాన్ పర్వదిన వేడుకలను మండలంలోని ముస్లింసోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మండలంలోని జేపీ చెరువు, ఆకవీడు, అనుమలవీడు, రాచర్ల, సంగపేట, యడవల్లి, తదితర గ్రామాల్లోని మసీదుల్లో శనివారం ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మజీద్‌లలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. శాంతి, సౌభాతృత్వాలకు ప్రతీక రంజాన్ పండుగ అని ముస్లిం మత పెద్దలు అన్నారు. ప్రేమ, దయ, కరుణ, జాలి, దానగుణం, సోదర భావం కలిగి ఉండడమే రంజాన్ ముఖ్య ఉద్దేశం అని ముస్లిం పెద్దలు తెలిపారు. మన భక్తి భావం ఇతరులకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరూ ఈద్ ముబారక్ అంటూ తమ ఆప్యాయతను ఒకరికొకరు పంచుకున్నారు.

# కంభంలో ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు



**కంభం, మార్చి 21, ప్రభాతవార్త**
కంభం పట్టణంలో రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనలతో నెలరోజుల ఉపవాస దీక్షలు ముగించుకుని శనివారం ఈద్గాకు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని గురించి పలువురు వక్తలు వినిపించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కంభం సిఐ మల్లికార్జున, ఎస్.ఐ శివకృష్ణారెడ్డి ఈద్గా మైదానం వద్ద ముస్లింలకు డ్రైఫ్రూట్స్, జ్యూస్ లను పంపిణీ చేశారు.

## వైకాపా యువజన విభాగం ఉపాధ్యక్షులు ఇల్లూరి మృతి

**- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు అన్నా, ఉడుముల, కేపీలు**



**కొనకనమిట్ల, మార్చి 21, ప్రభాతవార్త**
చిన్నారికట్లకు చెందిన మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షులు ఇల్లూరి బాలకృష్ణారెడ్డి(39) అనారోగ్యానికి గురై ఒంగోలులో ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు కలిగి ఉన్నారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ యువజన విభాగాన్ని మండలంలో పటిష్టపరిచేందుకు కృషి చేశారు.

**నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు :**



ఇల్లూరి బాలకృష్ణారెడ్డి భౌతికకాయాన్ని శనివారం మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, కంభం, మార్కాపురం మాజీ ఎమ్మెల్యేలు ఉడుముల శ్రీనివాసరెడ్డి, కుందురు నాగార్జునరెడ్డిలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలకృష్ణారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని వారు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో మండల వైకాపా కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల ధనలక్ష్మీ, సర్పంచ్ గోసుల అనురాధ, పలువురు నాయకులు ఉన్నారు.

# భక్తిప్రవర్తలతో రంజాన్ పండుగ వేడుకలు

**కొనకనమిట్ల, మార్చి 21, ప్రభాతవార్త**
మండలంలోని పలు గ్రామాలలో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు భక్తి ప్రవర్తలతో శనివారం జరుపుకున్నారు. కొనకనమిట్ల, గార్లదిన్నె, నాయుడుపేట, గొట్లగట్టు, పెద్దారికట్ల, సిద్దవరం, చింతగుంట్ల , చిన్నారికట్ల గ్రామాలలో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సామూహిక ప్రార్ధనలు మసీదులు వద్ద నిర్వహించారు. మతాలకు అతీతంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని మత సామరస్యాన్ని చాటారు. కొందరు ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు కోసం పొదిలి పట్టణానికి తరలి వెళ్లారు.

# పొదిలిలో భక్తి ప్రవర్తలతో రంజాన్ వేడుకలు



**కొనకనమిట్ల, మార్చి 21, ప్రభాతవార్త**
పొదిలి పట్టణంలో రంజాన్ పండుగ వేడుకలు శనివారం భక్తి ప్రవర్తలతో ముస్లిం సోదరులు జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఈద్గా వద్ద సామూహిక ప్రార్ధనలు చేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు పలువురు నాయకులు తెలియజేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని మత సామరస్యాన్ని చాటారు. మండలంలోని పలు గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ రాజేష్ ఆధ్వర్యంలో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్సై రాజేష్.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**సంతనూతలపాడు, మార్చి 21, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలోని పలు వాడలలో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. సంతనూతలపాడులోని మైనంపాడు డొంక వద్ద గల ఈద్గా వద్ద ప్రార్ధనలు నిర్వహించారు. అదే విధంగా మైనంపాడు గ్రామంలోని హైస్కూల్ సమీపంలో ఈద్గా వద్ద ప్రార్ధనలు జరిగాయి. మండలంలోని పీర్లమాన్యం, గుమ్మలంపాడు,గురవారెడ్డి మండలంలోని పీర్లమాన్యం, గుమ్మలంపాడు, గురవారెడ్డి పాలెం, మంగమూరు తదితర కేంద్రాల్లో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సంతనూతలపాడులో వస్తాదు ఫిరోజ్ ఆధ్వర్యంలో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**- వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్**



**మార్కాపురం టౌన్, మార్చి 21, ప్రభాతవార్త**
ముస్లిం సోదర, సోదరీమణులందరికీ వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ శనివారం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ నేపధ్యంలో వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ అల్లా కృపకటాక్షాలతో ఈ రంజాన్ పండుగ ప్రతి ఒక్క ముస్లిం కుటుంబాలలో వెలుగులు నింపాలని అభిలషించారు. వైసీపీ ప్రభుత్వం ప్రతి ఒక్కరి అభివృద్ధికి తోడ్పడిందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసిందన్నారు. ప్రతి ఒక్క ముస్లిం కుటుంబ సమేతంగా ఆనందకరమైన వాతావరణంలో రంజాన్ పండుగ చేసుకొని అల్లాహ్ దయ కృపా కటాక్షాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## మొగిలిచర్ల అవధూత శ్రీ దత్తాత్రేయ స్వామివారి భక్తుల అనుభవాలు

**లింగసముద్రం, మార్చి 21, ప్రభాతవార్త**



శ్రీ దత్తాత్రేయ స్వామివారిని మనస్ఫూర్తిగా నమ్మానండి.. శ్రీ స్వామివారి కృప వల్ల నాకు ఈ రోజే మేలు జరిగింది. మీరు రోజు భక్తులు పొందిన అనుభవాలను పోస్టు చేస్తున్నారు కదా.. నేను చదువుతూ ఉన్నానండీ.. నాకు కొన్ని అనుభవాలు కలిగాయి. నిజంగా మొగిలిచర్ల అవధూత దత్తాత్రేయుడే నాకు మేలు చేశాడండీ.. మీతో చెప్పుకోవాలని అనిపించి మీకు ఫోన్ చేస్తున్నాను. ఈ అనుభవాన్ని కూడా మీరుతప్పకుండా వ్రాయండి. వరంగల్‌లో లాయర్‌గా పని చేస్తున్న ప్రతిభ నాకు ఫోన్ చేసి ఎంతో ఉద్వేగంతో చెప్పిన మాటలివి.. ప్రతిభ ఫోన్ చేసే క్షణం దాకా వారెవరో నాకు తెలీదు.. నిజానికి ఈ రోజు దకా వారిని నేను కలుసుకోలేదు. ఆవిడ తనను మొగిలిచర్లలో సిద్ధిపొందిన శ్రీ దత్తాత్రేయ స్వామివారే దగ్గరుండి అన్ని విధాలా ఆదుకున్నారని త్రికరణ శుద్ధిగా నమ్మారు. ప్రతిభ వరంగల్‌లో ఉంటారు. ప్రస్తుతం లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. వృత్తి పరమైన పరీక్ష నిర్వహిస్తున్నారని తెలిసి తాను కూడా ఆ పరీక్ష వ్రాయాలని సంకల్పించారు. దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఆ పరీక్షకు ముందు రోజు దాకా హాల్ టికెట్ రాలేదు. ప్రతిభ పూర్తిగా ఆందోళన చెందారు. రాత్రి తొమ్మిది గంటల దాకా ఎదురు చూశారు. హాల్ టికెట్ రాలేదు. ప్రక్క రోజు ఉదయం పది గంటలకు హైదరాబాద్‌లో పరీక్ష వ్రాయాలి. ఆవిడకు దిక్కు తోచలేదు. స్వామీ దత్తాత్రేయ.. నువ్వే దిక్కు.. నేను పరీక్ష వ్రాయడానికి మార్గం చూపించు తండ్రి.. అని మనసులో పదే పదే ప్రార్థన చేసుకోవడం మొదలు పెట్టారు. తెల్లవారింది. ఆదివారం ఉదయం ఏడు గంటలకు ప్రతిభ పరీక్ష గురించి ఆశ వదులుకున్నారు. కానీ చిత్రంగా ఆ సమయంలో హాల్ టికెట్ ఇంటర్నెట్ ద్వారా వచ్చింది. తన కళ్ళను తానే నమ్మలేక పోయారు. కానీ మరో సమస్య ఉంది. ఇప్పటికిప్పుడు బైలుదేరినా.. పరీక్షకు సమయానికి అందుకోవడం చాలా కష్టం. వరంగల్ నుంచి హైదరాబాద్ మూడు గంటల ప్రయాణం ఉంది. అయినా ప్రతిభ.. భారం అంతా శ్రీ స్వామివారి మీద వేసి. తాను తయారయ్యి కారు మాట్లాడుకుని ఉదయం 8గంటలప్పుడు హైదరాబాద్ బయలుదేరారు. ఆ 3గంటల ప్రయాణంలో ఆవిడ శ్రీ స్వామివారినే ధ్యానం చేస్తూ ఉన్నారు. పరీక్ష వ్రాసే చోటుకు చేరే సరికి సుమారు 11గంటల సమయం అయింది. నిజానికి అంత ఆలస్యం అయితే అధికారులు పరీక్ష వ్రాయడానికి ఒప్పుకోరు... ప్రతిభ అధికారులను కలిసి తాను వరంగల్ నుంచి వస్తున్నాననీ, హాల్ టికెట్ ఆలస్యంగా రావడం వలన ఈ జాప్యం జరిగిందని తెలిపారు. అధికారులు ప్రతిభని పరీక్షకు అనుమతించారు. పరీక్ష వ్రాసి బయటకు వచ్చిన ప్రతిభ కి శ్రీ స్వామివారు చూపిన దయ వల్లే తనకు ఈ రోజు ఇలా అన్నీ కలిసొచ్చాయని నమ్మి శ్రీ స్వామివారికి మనసులోనే నమస్కారాలు చేసుకున్నారు. పై విషయాన్ని స్వయంగా ప్రతిభ ఫోన్ చేసి తెలుపుతూ తనకు శ్రీ స్వామివారి విభూతి పంపమని కోరారు. పంపించాము.. మళ్లీ ఒక పది రోజులకు ఫోన్ చేశారు. ఎన్నాళ్ల నుంచో తాము ఇంటి రుణం గురించి ప్రయత్నాలు చేస్తున్నామని, బ్యాంకు అధికారులు మంజూరు చేయకుండా ఆలస్యం చేస్తున్నారని, శ్రీ స్వామివారిని శరణు వేడుకున్నానని, రెండు రోజుల్లో ఆ రుణం మంజూరు చేసినట్లు తెలిపారని చెప్పారు. మొదటి రోజు ఎంత ఉద్వేగంతో మాట్లాడారో.. అదే ఉద్వేగం అదే సంతోషం ఆవిడ మాటల్లో మళ్లీ వినిపించాయి. ప్రతిభ ఇంత వరకు మొగిలిచర్ల రాలేదు. శ్రీ స్వామివారి మందిరాన్ని దర్శించనూ లేదు. కేవలం శ్రీ స్వామివారిని మనస్ఫూర్తిగా నమ్మారు. ప్రస్తుతం ప్రతిభ మొగిలిచర్లలో సిద్ధిపొందిన దత్తాత్రేయుడే సర్వస్వం నమ్మకంతో కూడిన భక్తి ఎక్కడ ఉంటుందో.. అక్కడ దైవం తప్పక ఉంటాడు. అది మరొక్క సారి రుజువైంది.

## యూటీఎఫ్ నేత స్వర్గీయ వెంకటస్వామి వర్ధంతి

**- వెంకటస్వామి జీవితం ఆదర్శం**



**కందుకూరు మార్చి 20, ప్రభాతవార్త**

యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి స్వర్గీయ అప్పారి వెంకటస్వామి జీవితం నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శమని యు.టి.ఎఫ్ ప్రకాశం జిల్లాశాఖ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కందుకూరు యూటీఎఫ్‌భవన్‌లో ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1974లో ప్రాథమికోపాధ్యాయ పెడరేషన్‌లో విభేదాలు నెలకొన్నట్లు తెలిపారు. ఈ సమయాన వెంకటస్వామి విశేషకృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) ఏర్పడిందన్నారు. అప్పటి 25 సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయన ఎనలేనిసేవచేశారని కొనియాడారు. ఉద్యమ అవసరాల కోసం 15 సంవత్సరాల సర్వీసును వదులుకున్న త్యాగమూర్తి అన్నారు, ఆయన నిరాడంభరత, నిజాయితీ, త్యాగం, ఆర్థిక క్రమశిక్షణ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. ఆయన ఆశయం స్ఫూర్తిగా నేటి కార్యకర్తలు విద్యారంగం పరిరక్షణ కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గొర్రెపాటి మధుసూదన్ రావు, సీనియర్ కామ్రేడ్ పి.మురళీకృష్ణ, ఎస్.ప్రసన్నకుమారి మండల శాఖల అధ్యక్ష, కార్యదర్శులు మన్నం మాధవరావు, ఎం.హనుమంతరావు, దామకొండనాయుడు, చిత్తారి వెంకటేశ్వర్లు, కంద్రా వెంకటరావు, మక్కెన రమేష్‌బాబు, సి.హెచ్ లక్ష్మీనారాయణ, ఓ.వి రమణయ్య, పి.వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్‌లో ముస్లింలకు ఎమ్మెల్యే సంఘీబావం

**- అభివృద్ధికి వరాలు ప్రకటించిన ఎమ్మెల్యే**



**కందుకూరు మార్చి 21, ప్రభాతవార్త**

రంజాన్ పర్వదినం దృష్ట్యా శనివారం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలో పలు ముస్లిం ఏరియాలో పర్యటించారు. ముస్లిం నేతలతో ఆత్మీయతను పంచుకున్నారు. ముస్లిం సంక్షేమాభివృద్ధికి చేపట్టనున్న కార్యక్రమవివరాలు ప్రకటించారు. తొలుత కందుకూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ సలాం తన ఇంట్లో ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లింనేతలు ఎమ్మెల్యేని ఆప్యాయంగా ఈద్గా వద్దకు ఆహ్వానించారు. అదేవిధంగా పట్టణంలోని కోటకట్ట వీధిలో ఈద్గావద్ద జరుగుతున్న ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. దువా చేశారు.

### సంక్షేమాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ముస్లింల సంక్షేమాభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానన్నారు. ప్రధానంగా ఈద్గా చుట్టూ రూ.35లక్షలతో ప్రహరి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. పలువురు మతపెద్దలు అంత్యక్రియలకు జరుగుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకి వివరించారు. పట్టణంలోని అన్ని ఖబరస్థాన్‌లను శుభ్రం చేయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే పట్టణంలో షాదీఖానా నిర్మాణానికి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌తో చర్చించామన్నారు. త్వరలో నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. పలువురు ముస్లింల విజ్ఞప్తి మేరకు మృతుల అంత్యక్రియల నిమిత్తం త్వరలో అంతిమయాత్ర వాహనం కొనుగోలుచేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈద్గా ఇమామ్ షేక్ ముజీబ్, వివిధ హోదాల్లో ముస్లింనేతలు సయ్యద్ అహ్మద్ భాషా, షేక్ రఫీ, షేక్ రూబీ, షేక్ మున్నా, షేక్ నాయబ్ రసూల్, షేక్ ఫిరోజ్, నసీర్, కుద్దూస్, జహీర్, గౌస్ బాషా, సయ్యద్ జిలాని, ఖాదర్ వలీ, సయ్యద్ మసూద్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, టిడిపి నేతలు రాయపాటి శ్రీను, గోచిపాతల మోషే తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**కందుకూరు మార్చి 20, ప్రభాతవార్త**



చలివేంద్రం ప్రారంభించిన లీలితి ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావుతోపాటు పలువురు టిడిపి నేతలు అక్కడేగల ఎన్టీయార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గట్టమనేని సుశీలమ్మ జ్ఞాపకార్థం కుమారుడు శ్రీనివాసచౌదరి మరియు పేముల అబ్రహం, దయావతమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సంయుక్తంగా ఈ చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు దామా మల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, సాయినగర్ డీలరు పసుపులేటి రమణయ్య, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, ఉన్నం వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాలకొండ ఆదాయం రూ.9 లక్షలు

**కందుకూరు మార్చి 21, ప్రభాతవార్త**



వలేటివారిపాలెం మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7వేల మందికి పైగా భక్తులు మాలకొండ స్వామిని దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. మొక్కుబడులు చెల్లించారు. పొంగళ్లపొంగించారు. తలనీలాలు తీయించు కున్నారు. వీరందరికి ఉచిత అన్నప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమాలని ఆలయ కమీషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ సూపరింటెండెంటు కె.ప్రసాద్‌లు ఆలయ సిబ్బంది మధుసూదనరావు, సుబ్బారావులు పర్యవేక్షించారు. తద్వారా స్వామివారికి రూ.9,03,211లమేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరీభక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.10,850లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.20,850లు, వివాహాల నిర్వహణ వలన రూ.2,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.32,925లు, వాహనపూజల వలన రూ.3,400లు, ప్రత్యేకదర్శనం రూ.4,12,600లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.600లు, రూముల అద్దెలు రూ.31,360లు, కవర్లు అమ్మకం వలన రూ.7,500లు, అన్నదానం నిమిత్తం రూ.1,60,035లు, లడ్డుప్రసాదం అమ్మకాలవలన రూ.2,15,560లు విరాళాలు రూ.5,501లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు కమీషనర్ చంద్రశేఖర్ తెలిపారు.

### ఆత్మహత్య కాదు... హత్యనే... మృతుడి కుటుంబ సభ్యుల ఆరోపణ...

**నిందితులను అరెస్ట్ చేయాలంటూ....ప్రభుత్వ వైద్యశాల వద్ద రాస్తారోకో...**

**మార్కాపురం, మార్చి 21, ప్రభాతవార్త**





మార్కాపురం మండలం ఇడుపూరుకు చెందిన జన సైనికుడు సంకుల మల్లయ్యను హత్య చేశారని ఆరోపిస్తూ మార్కాపురం ఏరియా వైద్యశాల వద్ద మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. పొలం నగదు లావాదేవీల విషయంలో బెదిరింపులకు పాల్పడి హత్య చేశారని కుటుంబ సభ్యుల ఆరోపించారు. నిందితులని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వ వైద్యశాల వద్ద రోడ్డుపై మృతుని కుటుంబ సభ్యులు గ్రామస్తులు బైటాయించారు. దీంతో భారీఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న డిఎస్పీ నాగరాజు, సిఐ సుబ్బారావు పోలీసు సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడి బంధువులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేస్తామని హామీ ఇవ్వడంతో మృతుడి బంధువులు రాస్తారోకో విరమించుకున్నారు.

# తహశీల్దార్, వీఆర్వో సెస్పెన్షన్

**మార్కాపురం, మార్చి 21, ప్రభాతవార్త**



ఓ తహశీల్దార్ మరియు ఓ వీఆర్వో సస్పెన్షన్‌కు గురైన సంఘటన మార్కాపురం జిల్లా, పెద్దారవీడు మండలంలో చోటు చేసుకుంది. భూముల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన మార్కాపురం జిల్లా, పెద్దారవీడు మండల తహశీల్దార్ బి.దిలీప్ కుమార్, దేవరాజుగట్టు వీఆర్ఓ ఎన్.విజయ భాస్కర్ రెడ్డిలను సస్పెండ్ చేసినట్లు మార్కాపురం ఇన్‌చార్జి కలెక్టర్ పి.రాజాబాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దారవీడు తహశీల్దార్ బి.దిలీప్ కుమార్ మెడికల్ లీవ్‌లో ఉండి 30కి పైగా మ్యుటేషన్‌లు ఆన్లైన్ చేశారని ఆరోపణ రావడంతో సస్పెండ్ చేసినట్లు తెలిపారు. 25 పైగా నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి ఆధారాలు లేకుండా చేశారన్నారు. వీటిలో 19 మ్యూటేషన్లు దేవరాజుగట్టు గ్రామానికి చెందినవి కావడం విశేషం. భూముల అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్చార్జి కలెక్టర్ పి.రాజాబాబు రెవెన్యూ అధికారులను హెచ్చరించారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు**

**మార్కాపురం టౌన్, మార్చి 21, ప్రభాతవార్త**




కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, కార్మిక వర్గానికి కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఆర్ మాల కొండయ్య అధ్యక్షతన శనివారం జరిగిన సిఐటియు మార్కాపురం జిల్లా ప్లీనం సమావేశానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కంటే ముందు తెలుగుదేశ కూటమి ప్రభుత్వం కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చి ఇప్పటికి రెండు సంవత్సరాలు అవుతున్నా ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని బానిసలుగా మారుస్తూ కార్మిక హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారు, వీటికి వ్యతిరేకంగా ఇప్పటికే అనేక ఆందోళన పోరాటాలు జరుగుతున్నాయని ఈ నాలుగు లేబర్ కోడ్స్ రద్దయి ఎంతవరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే. ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఆయా శాఖల రాష్ట్ర మంత్రులను కలిసి కార్మిక వర్గ సమస్యలు వివరించినప్పటికి నేటికీ పరిష్కారం కాకుండా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు స్కీమ్ వర్కర్లు, కాంట్రాక్టర్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలను వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సిఐటియు ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గ్రామపంచాయతీ నుంచి పదివేల రూపాయలు గౌరవేతని చెల్లించాలని జీవో ఉన్న నేటికీ జిల్లాలో ఎక్కడ అమలు కావట్లేదని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తుందని, సంఘం బలోపేతం కోసం అందరూ కలిసి సంఘటితంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాలని కోరారు. ప్లీనం సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు డి.కె.యం. రఫీ, పీ.కేశవరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.మాలకొండయ్య, టి.ఆవులయ్య, రైతు సంఘం నాయకులు డి.సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మ బాల నాగయ్య, సిఐటియు నాయకులు డి.రుతమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

### జార్జ్ ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

**- 35 మందికి ఉద్యోగాలు**

**మార్కాపురం, మార్చి 21, ప్రభాతవార్త**



స్థానిక జార్జ్ ఫార్మసీ కళాశాలలో శనివారం ప్రముఖ ఔషధ సంస్థ దివిష్ లాభ్రొరీస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు విజయవంతంగా నిర్వహించ బడ్డాయి. సంస్థ ప్రతినిధి హెచ్.ఆర్. రామకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ ఇంటర్వ్యూలు విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా నిలిచాయి. ఈ డ్రైవ్‌లో కళాశాల విద్యార్థులతో పాటు మార్కాపురం పరిసర ప్రాంతాల నుంచి మొత్తం సుమారు 120 మంది పాల్గొన్నారు. కఠినమైన ఎంపిక ప్రక్రియ అనంతరం 35 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిములపు సతీష్ ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వారు భవిష్యత్తులో తమ ప్రతిభతో సంస్థకు, సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఇలాంటి క్యాంపస్ డ్రైవ్‌లు విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి. ప్రసన్నకుమార్, దివీని డాక్టర్ అశోక్ బాబు విద్యార్థులకు మార్గదర్శనం చేయగా, అధ్యాపక బృందం సమగ్ర సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్యాంపస్ నియామక కార్యక్రమాలను కొనసాగిస్తూ విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంచేందుకు కృషి చేస్తామని కళాశాల యాజమాన్యం తెలిపింది.

### వెంకటేశ్వస్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులకు దారపనేని వస్త్రధారణ వితరణ

**కనిగిరి, మార్చి 21, ప్రభాతవార్త**



నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం లోని ప్రధాన అర్చకులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పట్టు వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ దేవస్థానాని కి వచ్చిన భక్తులకు భగవంతునికి అభిషేకం, పూజలు, గోత్రనామాల తో, వేద మంత్రాలతో భక్తులకు దైవ సంకల్పం ద్వారా పాప విమోచనం గావించి పుణ్య ఫలాలను భక్తులకు అందిస్తున్న వేద పండితులు, ప్రధాన అర్చకులను ఆదుకోవాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని పేర్కొన్నారు. దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు పెండ్యాల సూర్య నారాయణ దారపనేని చంద్రశేఖర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ, మోపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు మోరబోయిన గిడ్డయ్య యాదవ్, మిరియం సుబ్బరాయుడు, పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుత్తి రమణయ్య, గద్దె శేషు తదితరులు పాల్గొన్నారు.

### ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలపై జేడీని కలిసిన టీచర్స్ గిల్ట్ నాయకులు

**సింగరాయకొండ, మార్చి 21, ప్రభాతవార్త**



ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ నాయకులు జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగాన్ని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు టీచర్స్ గిల్ట్ అధ్యక్షులు కె. వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్ ప్రభాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. జిల్లాలో 12 ఎయిడెడ్ పాఠశాలల్లో మూడు సంవత్సరాలుగా విద్యార్థులు లేక ఖాళీగా ఉన్న 37 మంది ఉపాధ్యాయులకు శాశ్వత కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరారు. అలాగే మిగులు 165 మంది ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాను ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ నూతన కమిషనర్‌తో మాట్లాడి త్వరలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామని జేడీ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**సింగరాయకొండ, మార్చి 21, ప్రభాత వార్త**





పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో ముస్లిం సోదరులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని ఈద్గా మిట్ట షాది ఖానా వద్దనున్న మసీదును ప్రత్యేకంగా అలంకరించారు. మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. సోమరాజుపల్లి పకీరపాలెం గ్రామంలోని మసీదులో కూడా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు చేశారు. ఈ సందర్భంగా ఇదిగామిట్ట మస్జీద్‌లో జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ శిఖిది సభ్యుడు, కొండెపి నియోజకవర్గ ఇన్‌చార్జి డా. ఆదిమూలపు సురేష్, దర్శి నియోజకవర్గం పరిశీలకులు మాదాసి వెంకయ్య పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనారిటీ నాయకులు, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు శివ కిరణ్‌కు ఘన నివాళి

**సింగరాయకొండ, మార్చి 21, ప్రభాతవార్త**



మండలంలోని పాకల గ్రామానికి చెందిన కీ.శే. సీనియర్ జర్నలిస్టు అంబటి శివ కిరణ్ దశదిన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ పరిశీలకుడు, సీఈసీ సభ్యుడు డాక్టర్ మాదాసి వెంకయ్య హాజరై శివ కిరణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివ కిరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రిపోర్టర్‌గా బహుజన మీడియా ద్వారా సమాజానికి అందించిన సేవలను ఆయన స్మరించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### నేడు మంత్రి పర్యటన వివరాలు

**అద్దంకి , మార్చి 21, ప్రభాతవార్త**



రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి ఆదివారం యద్దనపూడి గ్రామంలో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు మాజీ మంత్రి, స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు 29 వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**తాళ్లూరు,మార్చి21, ప్రభాతవార్త**

నెల రోజులపాటు నియమనిష్టతో ఆచరించిన కఠోర ఉపవాసదీక్షలకు ముగింపు పలికి శనివారం రంజాన్ పండుగను మండలం లోని తూర్పు గంగవరం, తాళ్లూరు, రజానగరం, రమణాలవారిపాలెం, నాగం బొట్ల పాలెం, గంగపాలెం, రామ భద్రపురం, గ్రామాల్లో ముస్లింలు ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పండుగ సందర్భంగా మసీదులను ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. గంగపాలెం ఈద్గా వద్దప్రార్థనలో పఠాన్‌మీరా సాహెబ్, బాలాజీ, సైదాలు పాల్గొన్నారు. ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్ఐ మల్లికార్జున రావు నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

### 26 న మద్దిపాడులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**సంతనూతలపాడు(మద్దిపాడు), మార్చి 21, ప్రభాతవార్త**

ఈ నెల 26న గురువారం ఉదయం 10.30గంటలకు మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరగనున్నట్లు మద్దిపాడు ఎంపీడీవో వి.జ్యోతి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మద్దిపాడు ఎంపీపీ వాకా అరుణ అధ్యక్షత వహించనున్నారు. ఈ నెల 25వ తేదీలోపు మండల స్థాయిలో ఆయా రంగాల అధికారులు వారి శాఖల అభ్యున్నతకు సంబంధించి నివేదికలను మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయానికి అందజేయాలని ఎంపీడీవో జ్యోతి కోరారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, తదితరులు హాజరు కావాల్సిందిగా ఎంపీడీవో జ్యోతి పేర్కొన్నారు.

### రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి స్వామి

**సింగరాయకొండ, మార్చి 21, ప్రభాతవార్త**



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మైనార్టీ నాయకుడు షేక్ సంధాని నివాసంలో ఏర్పాటు చేసిన రంజాన్ వేడుకలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీడీపీ సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మంత్రి స్వామికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రంజాన్ పర్వదినం శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో జీవించాలని ఆకాంక్షి ంచారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు యస్థాని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వివాహ వేడుకలో పాల్గొన్న పలువురు నాయకులు

**సీఎస్‌పురం, మార్చి 21, ప్రభాతవార్త**





సీఎస్‌పురంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యజమాని మాలకొండయ్య కుమారుడు మణికాంత్ వివాహ వేడుక శనివారం జరిగింది. ఈ వేడుకకు టీడీపీ నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ళ నారాయణరెడ్డి మామ కుమారుడు డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, అల్లుడు, టీడీపీ నాయకులు మాజీ సింగిల్ విండో, పామూరు అధ్యక్షులు జయరామిరెడ్డి, జర్నలిస్టు ఎస్పీ నాయుడు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పవిత్రత, త్యాగం, మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**- దద్దాల నారాయణ యాదవ్**




**కనిగిరి, మార్చి 21, ప్రభాతవార్త**
పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ పర్వదినం ప్రతీక అని వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి నమాజు, దువాలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రవక్త చూపిన సత్మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందించే పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, షేక్ పోలిచర్ల రహీం భాష, షేక్ షఫీ అజాద్, షేక్ కరిముల్లా, షేక్ రెహమాన్, షేక్ నాగూర్ వలి, షేక్ షబ్బీర్, షక్ ఖాదర్ జిలాని, షేక్ నాయబ్ రసూల్, సయ్యద్ నాయబ్ రసూల్, షేక్ లాలు సుల్తాన్, సయ్యద్ మహబూబ్ బాజీ, షేక్ ముజీబ్, షేక్ ఖాజా, షేక్ మున్నా, షేక్ సంధాని, మడతల కస్తూరిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కంటు గురవయ్య, దాసరి మురళి, పోలక సిద్దారెడ్డి, సంగటి మహేందర్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర - ఈద్గాలో ప్రార్థనలు




**కనిగిరి, మార్చి 21, ప్రభాతవార్త**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కనిగిరి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న ఈద్గా వద్ద శనివారం నిర్వహించిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసిన ఆయన సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ త్యాగానికి, పవిత్రతకు ప్రతీక అని తెలిపారు. ఉపవాస దీక్ష ద్వారా మనస్సు పవిత్రం అవుతుందని, పరస్పర ప్రేమాభిమానాలు పెంపొందించుకోవడం ఈ పండుగ ముఖ్య సందేశమని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలను కలుసుకుని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు షేక్ అహ్మద్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, మైనారిటీ టనాయకుడు గుడిపాటి ఖాదర్, రోషన్ సంధాని, నాజుముద్దిన్, ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**కనిగిరి, మార్చి 21, ప్రభాతవార్త**
మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ కుమారుడు గోవింద మహీధర్, రీమా సిమంతికల వివాహ వేడుక శుక్రవారం రాత్రి విశాఖపట్నంలోని సెంటినరీ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన దంపతులు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా ప్లామెంట్ అధ్యక్షులు కేకే రాజు, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్, దేవన్‌రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ఆత్మీయ విందు.. పాల్గొన్న దద్దాల నారాయణ



**కనిగిరి, మార్చి 21 , ప్రభాతవార్త**
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కనిగిరి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. పార్టీ నాయకులతో కలిసి హాజరై ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సామాజిక, రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, దేవికి రంగ, ముల్లంగి శ్రీహరిరెడ్డి, పోలక సిద్దారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ, మార్తాల శివకుమార్‌రెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆపద్బాంధవుడు

**- వారి ఆర్థిక అవసరాలను గుర్తించి చేయూత**




**బల్లికురవ, మార్చి 21, ప్రభాతవార్త**
వికలాంగులను ఎక్కడ ఏ అవసరం వచ్చినా, నేనున్నాను అంటూ ప్రత్యక్షం అవుతుంటాడు బాపట్ల పార్లమెంట్ దివ్యాంగుల విభాగం ప్రధాన కార్యదర్శి దమ్ము అంజయ్య.. అర్హులైన వికలాంగులను గుర్తించి వారికి ట్రై సైకిళ్లు, మూడు చక్రాల స్కూటీలు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మంత్రి గొట్టిపాటి సహకారంతోను, గుంటూరు జిల్లాలో వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు జీజీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు శ్రీనివాస్ సహకారంతో దివ్యాంగులకు బాసటగా నిలుస్తున్నాడు. శనివారం వినుకొండ పట్టణంలో 20 మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దమ్ము అంజయ్యను ఘనంగా సన్మానించారు. మండలంలోని కొప్పెరపాడు గ్రామానికి చెందిన దమ్ము అంజయ్య మారుమూల గ్రామాలు సైతం శోధన పట్టి వికలాంగుల హక్కుల కోసం పోరాడుతూ వారి అవసరాలను గుర్తించి వారికి సహాయ సహకారాలను అందజేస్తుంటాడు. ఈ సందర్భంగా అంజయ్య సేవలను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు, జనసేన నేత శ్రీనివాస్‌లు కొనియాడారు.

## దోర్నాలలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చంద్రశేఖర్



**పెద్దదోర్నాల, మార్చి 21, ప్రభాతవార్త**
వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని స్థానిక నటరాజ్ సెంటర్ వైఎస్ విగ్రహం వద్ద క్రైస్తవ పాస్టర్లు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రారంభోత్సవం చేశారు. ఎండాకాలంలో చల్లని నీరు ప్రజలకు అందించడం ఎంతో పుణ్యకార్యమని ఎమ్మెల్యే చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ జీవీ రమణారెడ్డి, పాస్టర్ల సంఘం అధ్యక్షుడు బుట్టిపెల్ సర్దన్, పాస్టర్లు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- సీపిఐ దర్శి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆర్.కరుణానిధి**



**దర్శి, మార్చి 21, ప్రభాతవార్త**
రాష్ట్రంలో అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ మండల కేంద్రాలలో జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీపిఐ దర్శి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆర్.కరుణానిధి పిలుపునిచ్చారు. ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న ఆందోళన కార్యక్రమాల గోడ పత్రికలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కరుణానిధి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపిఐ పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, సీహెచ్ అరుణ, అంజమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దర్శిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**- ఈద్గాలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వైసీపీ**

**జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి**




**దర్శి, మార్చి 21, ప్రభాతవార్త**
దర్శిలోని కురిచేడు రోడ్డులోని ఈద్గాలో ముస్లిం సోదరులు పవిత్ర పండుగ అయిన రంజాన్ వేడుకలో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడూత నెల రోజులు పాటు క్రమశిక్షణతో పాటించిన ఉప వాస దీక్షలో విరమిస్తున్న రంజాన్ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బూచేపల్లి కుటుంబం ముస్లిం సోదరులకు అండగా ఉంటుందని మసీదులకి ఈద్గాలకి మా వంతు ఆర్థిక సాయంలు అందజేశామని ముస్లిం సోదరులకు ఎల్లప్పుడూ మా కుటుంబం అందుబాటులో ఉంటుందని బూచేపల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాల్ని అందించామని భవిష్యత్తులో కూడా అందిస్తామని ముస్లిం సోదరులకు అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు డాక్టర్ ఎస్ఎం భాష, మిల్లర్ బుజ్జి అమీన్ భాష, పానెం హుస్సేన్, పాణ్యం మజ్నువలి, సదాగారం రహంతుల్లా, ముస్లిం పెద్దలు మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

# దర్శిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**- ఈద్గా వద్ద వేలాదిగా తరలిస్తున్న ముస్లిం సోదరులు**

**- పాల్గొన్న డాక్టర్ కడియాల లలిత్ సాగర్**




**దర్శి, మార్చి 21, ప్రభాతవార్త**
దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులో గల ఈద్గా వద్ద రంజాన్ పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరిగాయి. నెల రోజుల పాటు క్రమశిక్షణతో పాటించిన ఉపవాస దీక్షలు విరమిస్తూ, ముస్లిం సోదరులతో కలిసి శనివారం ఉదయం స్థానిక ఈద్గా వద్ద టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మత గురువుల నేతృత్వంలో సామూహిక నమాజ్ నిర్వహించి, దేశ సౌభాగ్యం కోసం, శాంతి కోసం ప్రత్యేక దువా చేశారు. డాక్టర్ లలిత్ మాట్లాడుతూ గతంలో మసీద్‌కు, ఈద్గా ప్లాట్‌ఫామ్‌కి ఆర్థిక సహాయం చేయటం జరిగిందని, అదే విధంగా ఈ సంవత్సరం కూడా దర్శి పట్టణంలోని మక్కా మసీదు, నూర్ మసీద్, మదినా మసీద్‌ల అభివృద్ధికి ఒక్కొక్క మసీదుకు లక్ష రూపాయలు చొప్పున 3 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తాను అని హామీ ఇచ్చిన డాక్టర్ లలిత్ సాగర్. ఈ రోజురంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన కడియాల లలిత్ సాగర్. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అల్లా బషు, మౌలాలి, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, స్థానిక నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు స్వీట్స్ చికెన్ అందజేసిన వైసీపీ యువ నాయకులు గజ్జల కోటిరెడ్డి, బైలడుగు కృష్ణ యాదవ్



**ముండ్లమూరు, మార్చి 21, ప్రభాతవార్త**
ముస్లిం సోదరులు అతి పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా మండలంలోని వేముల గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ పర్వదినాన్ని పురష్కరించుకుని వేముల గ్రామంలో ఉన్న 50 ముస్లిం కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి కేజీ చికెన్, స్వీట్ బాక్స్‌ని పంపిణీ చేసిన వేముల గ్రామం వైసీపీ యువ నాయకులు గజ్జల కోటిరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి, బైలడుగు కృష్ణ యాదవ్ తండ్రి నాగయ్యలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయి భాయి అని అందరూ కలిసిమెలిసి జీవించాలని ముస్లిం సోదరులకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## శంకర కంటి ఆసుపత్రికి శుక్లముల ఆపరేషన్‌కు తరలింపు




**ముండ్లమూరు, మార్చి 21, ప్రభాతవార్త**
16వ తేదీన ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవానికి కారకుడైన శ్రీ పొట్టి శ్రీరాములు 126వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో ఎంపిక చేయబడినటువంటి శుక్లముల ఆపరేషన్ 20 మందిని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి శంకర కంటి ఆసుపత్రి వారు బస్సులో తరలించారు. వారికి ఉచితంగా అధునాతన శస్త్ర చికిత్స ఐఓఎల్ ఇంట్రా ఆక్యులర్ శస్త్ర చికిత్సలను ఉచితంగా చేస్తామని జిల్లా నివారణ సంస్థ ఆప్తాలమిక్ అధికారి జడ ఉమ తెలిపారు. మారెళ్ళ శంకరరావు, నూజిళ్లపల్లి, పూరిమెట్ల గ్రామాలకు సంబంధించినటువంటి గ్రామ ప్రజలు పీహెచ్‌సీ సిబ్బంది కోవి ఆనంద్, వెంకటేశ్వరమ్మ, ఆశా కార్యకర్తలు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కేప రాజు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు ఉపసంహరించాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు డిమాండ్**



**ముండ్లమూరు, మార్చి 21, ప్రభాతవార్త**
ఇరాన్ మీద అమెరికా, ఇజ్రాయిల్ కలిసి చేస్తున్న అమానుష యుద్ధాన్ని ఆపేందుకు భారత ప్రభుత్వం కూడా చొరవ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. యుద్ధం నేపథ్యంలో ప్రజల మీద భారాలు, గ్యాస్ ధరలు పెంచడం అన్యాయమని అన్నారు. తక్షణమే పెంచిన ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. స్థానిక జమ్మలమడక కాలనీలో సీపీఎం శాఖ సమావేశం బాపట్ల లక్ష్మీ నారాయణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ యుద్ధాలు సాధారణ ప్రజలపై భారాలు మోపి,బూడిదను మిగులుస్తాయని సామ్రాజ్యవాదులకు లాభాలు చేకూర్చిపెడతాయని అన్నారు. ప్రపంచ ఆదిపత్యం కోసం అమెరికా సాగిస్తున్న యుద్ధాలను ప్రపంచమంతా ఖండిస్తుంటే భారత ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెల్లంపల్లి ఆంజనేయులు, స్థానిక శాఖ కార్యదర్శి పొట్లూరి సుబ్బారావు, సభ్యులు మేకల హనుమంతరావు, పొన్నూరి ఆంజనేయులు, పి.సుధాకర్‌రావు, పి.పిచ్చయ్య, బాపట్ల లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

## ఈద్గాలో అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్ధనలు



**యర్రగొండపాలెం, మార్చి 21, ప్రభాతవార్త**
నెల రోజుల పాటు ఉపవాసాలు పాటించడం, ప్రార్థనలు ఆచరించడం దానధర్మాలు చేయడం పవిత్ర రంజాన్ నెల ప్రత్యేకత అని, పవిత్ర ఖురాన్ అవతరించిన మాసం రంజాన్ మాసం కావడం విశేషమని మౌలానా హిదయతుల్లా అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని జామీయ మసీదు దగ్గర ఉన్న ఈద్గాలో అత్యంత భక్తిశ్రద్దల మధ్య అంగరంగ వైభవంగా సామూహిక ప్రార్థనలు జరిగాయి. పట్టణంలోని పలు వీధుల నుండి బయలుదేరిన ముస్లింలు ర్యాలీగా ఈద్గాకు చేరుకున్నారు. ముస్లిం మత బోధకులు మౌలానా హిదయతుల్లా రంజాన్ పండుగ పవిత్రత గురించి ఉపవాస దీక్షలను ప్రస్తావిస్తూ అల్లా ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉంటాయని అందరూ ఖురాన్‌ను ఆదర్శంగా తీసుకుని ఆచరించాలని తెలిపారు. అనంతరం ప్రత్యేకంగా నిర్వహించి దువాలో అందరికి మంచి జరగాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుడిని కోరారు. దువా అనంతరం ఒకరినొకరు పలకరించుకుంటూ ఈద్ ముబారక్ లు తెలుపుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. ఈద్గాలో జరిగిన సామూహిక ప్రార్థనలో పట్టణంలోని అన్ని మసీదులకు చెందిన మౌలానాలు, మౌజన్లు, ఇమామ్‌లతో పాటు మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

## దోర్నాలలో డాక్టర్ మన్నే రవీంద్ర వర్గీయులకు ముస్లిం మైనార్టీ టీడీపీ నాయకులు జాకీర్ హుస్సేన్ ఆత్మీయ విందు



**పెద్దదోర్నాల, మార్చి 21, ప్రభాతవార్త**
యర్రగొండపాఎం నియోజకవర్గ ప్రముఖ వైద్యుడు, రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నె రవీంద్రకు దోర్నాల ముస్లిం మైనార్టీ టీడీపీ నాయకుడు షేక్ జాకీర్ హుస్సేన్ శనివారం దోర్నాలలో ఘన స్వాగతం పలికారు. రంజాన్ పర్వదినం సందర్భంగా జాకీర్ హుస్సేన్ ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. డాక్టర్ మన్నే రవీంద్రతో పాటు డాక్టర్ మన్నె వర్గం నాయకులు దోర్నాల టీడీపీ మాజీ మండల కన్వీనర్ అంబటి వీరారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు, పెద్దారవీడు మాజీ మండల కన్వీనర్ వెన్న వెంకటరెడ్డి, త్రిపురాంతకం మండల మాజీ కన్వీనర్ సీత రామయ్య, మాజీ అధ్యక్షుడు వడ్లమూడి లింగయ్య, మాజీ అధ్యక్షుడు పోతిరెడ్డి రమణారెడ్డి, డీలర్, ఎస్సీ నాయకులు పులుకూరి పుల్లయ్య, మాజీ జడ్పీటీసీ మూర్తయ్య, హర్షద్, కాశీం భాష, టీడీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ లక్ష్యాలను నెరవేర్చుటకు తమ వంతు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## రంజాన్ ఆత్మపరిశుద్ధి, సమానత్వం, దాతృత్వానికి ప్రతీక

**- వేటపాలెంలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు**




**వేటపాలెం, మార్చి 21, ప్రభాతవార్త**
వేటపాలెంలో ముస్లిం సోదరులు అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగను భక్తిశ్రద్దలతో స్థానిక ఈద్గా నందు పిల్లలు పెద్దలు కలిసి ఈద్ నమాజ్ జరుపుకున్నారు. అనంతరం చిన్న పెద్ద ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ మాసం భక్తి,నియమ నిష్టలు, ఆత్మపరిశుద్ధికి ప్రతీకగా నిలుస్తుందని, రంజాన్ మాసంలో ముస్లింలు పాటించే ఉపవాస దీక్షలు, నమాజ్ ప్రార్ధనలు, ఖురాన్ పఠనం వంటి ఆధ్యాత్మిక సాధనలు మనిషిలోని చెడు భావనలను తొలగించి, మంచితనాన్ని పెంపొందిస్తాయని చెడును తృజించడం, దైవారాధన, సాటి మానవులకు సేవ చేయడం వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో గడిపే ఈ పవిత్ర మాసం సమాజంలో సౌభ్రాతృత్వాన్ని, సుహృద్భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.

**జకాత్ సంప్రదాయం మానవత్వానికి అద్దం :**
మత పెద్దలు మాట్లాడుతూ ముస్లిం సమాజంలో జకాత్ రూపంలో పేదలను ఆదుకునే మహత్తర సంప్రదాయం దయ, దాతృత్వానికి నిదర్శనమని సమాజంలోని బలహీన వర్గాలకు చేయూతనివ్వడం ద్వార పరస్పర సహకారం, సామాజిక బాధ్యత పెంపొందుతుంది. పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ మాసంలో నెల రోజుల పాటు కఠిన ఉపవాసాలు పాటించిన అనంతరం జరుపుకునే ఈద్ పండుగ ఆనందం, ఐక్యత, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రార్థనలు నిర్వహిస్తూ పేదలకు దానం చేయడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు.

## శక పురుషుడు నందమూరి విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన



**వేటపాలెం, మార్చి 21, ప్రభాతవార్త**
వేటపాలెం మండల పరిధిలో వేటపాలెం గ్రామంలో శక పురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు చీరాలశాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆలోచనలు, సూచన మేరకు విగ్రహ నిర్మాణ కమిటీ ఏర్పాటు స్థల పరిశీలన చేయుట జరిగింది. నిర్మాణ కమిటీకి అధ్యక్షులుగా ప్రత్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా గుత్తి సీతారామాంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొత్త నాగు కోశాధికారిగా ఊటుకూరి వెంకట నాగ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వల్లంపట్ల మురళీ కృష్ణ, నిర్వాహక సభ్యులుగా నాసిక వీరభద్రయ్య,షేక్ వసీం,జాగా బత్తుని పోతురాజు,మద్దసాని నాగమల్లేశ్వరరావులను ఎన్నుకోవడం జరిగింది. తదుపరి స్వర్గీయ తారక రామారావు కాంస్య విగ్రహాన్ని వారి జయంతి లోపు ఏర్పాటు చేసుకొనుటకు ప్రయత్నాలు చేయటం జరుగుతుంది అని ప్రత్తి వెంకట సుబ్బారావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్



**మార్టూరు, మార్చి 21 , ప్రభాతవార్త**
రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం మార్టూరు మండలంలో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. మసీదులు, ఈద్గాల వద్ద నెల రోజుల పాటు రాత్రి, పగలు ఇస్లాం ధర్మాన్ని ఆచరించిన ముస్లిం సోదరులు ఈ పవిత్ర పర్వదినం వేళ ప్రత్యేక ప్రార్దనలు చేశారు. మార్టూరులోని ఈద్ ముబారక్ ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మత పెద్దలు ఖురాన్‌ను బోధించారు. అనంతరం చిన్న పెద్ద ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## అప్పారి వెంకటస్వామి వర్ధంతి.. ఉపాధ్యాయుల హక్కుల కోసం యుటీఎఫ్ పోరాటం కొనసాగాలి

**కనిగిరి, మార్చి 21, ప్రభాతవార్త**
యుటీఎఫ్‌ను స్థాపించి ఉపాధ్యాయుల సంక్షేమం, అభ్యున్నతి కోసం అప్పారి వెంకట స్వామి విశేష కృషి చేశారని యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి.రమణారెడ్డి అన్నారు. స్థానిక యుటీఎఫ్ కనిగిరి డివిజన్ కార్యాలయంలో యుటీఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర కార్యదర్శి స్వర్గీయ అప్పారి వెంకట స్వమి వర్ధంతి కార్యక్రమం టి.రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ ఎం.రాము మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రస్తుతం అనుభవిస్తున్న అనేక ఆర్థిక ఆర్థికేతర ప్రయోజనాలు, యుటీఎఫ్ సీనియర్ నాయకుల పోరాట ఫలితమేనని తెలిపారు. సీనియర్ నాయకుడు వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ యుటీఎఫ్ రాష్ట్ర కమిటీ చేపట్టిన ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు కే.కృష్ణమూర్తి, వి.మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పెద్దల ఆశయాలకు అనుగుణంగా ఐక్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీసభ్యుడు ఎస్కే జిలాని, మార్కాపురం జిల్లా సీపీఎస్ కన్వీనర్ ఏసుబాబు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ బి.రూసేంద్ర కుమార్, కనిగిరి మండల అధ్యక్షుడు ఎం.కోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్నం నరసింహం, హెచ్‌ఎంపాడు మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.బ్రహ్మయ్య, వెలిగండ్ల మండల అధ్యక్షుడు శేషగిరి, సీనియర్ నాయకులు రఘురామిరెడ్డి, ఆర్.కాశయ్య,బోయళ్ల మల్లిఖార్జున,నాలి వెంకటేశ్వర్లు,నాగేశ్వరరావు, కే.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరెడ్డి, టీవీ సుబ్బారెడ్డి, బాలకృష్ణ, కే.హరికృష్ణారెడ్డి, దొంతు రాము,టి.రాజేష్, మురళీధర్‌రావు, రామ్మోహన్, ఆర్‌వి నారాయణరెడ్డి, రూబేన్, పబ్బులేటి శ్రీనివాసులు, పూజలు ఏడుకొండలు, తిరుపతి, ముప్పూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.నాలుగు మండలాలకు చెందిన యుటీఎఫ్ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



